RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ మంగళవారం 19.05.2026 సంపుటి : 03 సంచిక : 145 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Thursday 06.05.2026 Volume: 03 Issue 145 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

## మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు

## బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్

## మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న

### జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి

## వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH
TRADE UNION



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# చందానగర్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

## ప్రజలు ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
## కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి

**జనోదయ : శేరిలింగంపల్లి**

చందానగర్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదాపూర్ ఇజ్జత్‌నగర్‌లోని సింధు హాస్పిటల్ సంయుక్త సహకారంతో ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని వెంకుంటలో వేణు గోపాల స్వామి దేవాలయం ఎదుట ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ, ఎంబీసీ చైర్మన్ జెర్రిపాటి జైపాల్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మహిళా కమిషన్ డైరెక్టర్ జుబేరా బేగం, నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్ రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో కన్సల్టెంట్ సేవలతో పాటు గైనకాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, కార్డియాలజీ



విభాగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. అదనంగా బరువు, ఎత్తు, రక్తపోటు వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి అంబులెన్స్ సౌకర్యంతో ఆసుపత్రికి తరలించి, చికిత్స అనంతరం తిరిగి ఇంటికి చేర్చే ఏర్పాట్లు కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ భరత్ కుమార్, నర్సింహ గౌడ్, ప్రముఖ కాంగ్రెస్ యూత్ ఐకాన్ మిరియాల ప్రీతం, శాంత, మహిళా నాయకులు, యువ నాయకులు, మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంఘాల కమిటీల దరఖాస్తుల స్వీకరణ



**జనోదయ : ఆర్ సి చెన్నూర్**

తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశానుసారం,ఈ రోజు కోటపెల్లి గ్రామంలోని కమ్యూనిటీ హాల్లో కోటపెల్లి మండల కాంగ్రెస్ కమిటీ నియామకానికి, సోషల్ మీడియా, మహిళా కమిటీ, రాజ సెల్, దీజ సెల్, మైనార్టీ సెల్, మీడియా కమ్యూనికేషన్ సెల్, సేవాదళ్ పూర్తి స్థాయి కమిటీల కోసం దరఖాస్తులు స్వీకరించిన కోటపెల్లి మండల అధ్యక్షులు మల్లన్న.మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ పుల్లూరి లక్ష్మణ్ చెన్నూర్ బ్లాక్ ఇంఛార్జ్.మంచిర్యాల జిల్లా సెక్రటరీ కొండు వెంకటేష్ చెన్నూర్ మండల ఇంఛార్జ్..కోటపెల్లి మండల ఇంచార్జ్ నర్సన్న.ఈ కార్యక్రమంలో కోటపెల్లి మండలసర్పంచ్‌లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమారం చెన్నూరు మండల కేంద్రాల్లో నకిలీ పత్తి విత్తనాల ముఠాను పట్టుకున్న పోలీసులు

**జనోదయ : చెన్నూర్ ఆర్ సి**

రెండు వేరు వేరు కేసుల్లో సుమారు.386 కిలోలప్రభుత్వ నిషేధిత దీ3 పత్తి విత్తనాల పట్టుకున్నట్లు మంచిర్యాల డీసీపీ భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఏసీపీ కార్యలయంలో వివరాలు వెల్లడించారు.రెండు కేసుల్లో అయిదు గురు సభ్యులు ముఠాగా ఏర్పడి ఆంద్రా ప్రాంతం నుండి నకిలీ పత్తి విత్తనాలు తీసుకువచ్చి ఇక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారని ముగ్గురిని అదుపులోకి తీసుకొని మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు.నకిలీ పత్తి విత్తనాల వల్ల భూమి సారవంతం కోల్పోయి పంటలు నష్టం వాటిల్లే ప్రమాదముందని, పర్యావరణం పై ప్రభావం చూపెడుతుందని అందువల్ల నకిలీ విత్తనాలు వాడవద్దని ఆయన రైతులకు సూచించారు.గతంలో కూడా నకిలీ విత్తనాలపై వ్యవసాయ శాఖ అధికారులతో కలసి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని రైతులు ఎవరూ మోస




పోవద్దని ఆయన తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం,పోలీసులు నకిలీ విత్తనాలపై కఠినంగా వ్యవహరిస్తామని పీడీ యాక్ట్ కేసులు కుడా నమోదు చేస్తామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.రెండు కేసుల్లో ప్రతిభ కనబర్చిన పోలీసులను ఆయన అభినందించి వారికి రివార్డులు కూడా అందిస్తామని పేర్కొన్నారు.

# అందరు సమన్వయంతో పనిచేయాలి



## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జానోదయ : గోదావరిఖని**

ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ టాకూర్ అన్నారు. ఆదివారం రామగుండం నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాలకుర్తి, అంతర్గం మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో జనగణన కార్యక్రమం, పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యకలాపాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే కార్యక్రమాలలో అందరూ ఐక్యంగా పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ-1లో మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం

**జానోదయ : గోదావరిఖని**

ఆర్జీ-1 పరిధిలోని జి.డీ.కే 1 అండ్ 3 ఇంక్లైన్ లో సోమవారం "మల్టి డిపార్ట్ మెంటల్" సమావేశం గ్రుఫ్ ఏజంట్ యల్ రమేష్ అధ్యక్షతన జరిగింది. మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం మొదటి బదిలీ, రెండవ బదిలీలలో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఎజియం (ఐఈడి) ఆంజనేయులు, వక్తలు మాట్లాడుతూ... మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇట్టి "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి కమిటి సభ్యులు తెలియజెస్తూ సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుకోవడం కొరకు గనిలో పని చేస్తున్న వివధ విభాగాల వారిగా ఒక సమిష్టిగా ఏర్పడి సమాలోచనలు జరిపి వాటిని అమలు చేయుటకు సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇట్టి సమిష్టి నిర్ణయాల వలన ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచుటకు అవకాశం లభిస్తుందని తెలిపారు.మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు వాటి పని తీరు గురించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్ప



త్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించడము జరిగినది.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ రంగు శ్రీను, ఎజియం(ఐఈడి) ఆంజనేయులు, ఏరియా ఇంజనీరురామమోహన రావు, ఏజంట్ యల్ రమేష్, యస్.ఓ.యం క్వాలిటి బ్రహ్మాజీ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, గని మేనేజర్ సుదీర్ జక్కుల్ వార్,యస్.ఇ సి.హెచ్ రాజన్న, ఫిట్ సెక్రటరి మానాల శ్రీనివాస్, సంక్షేమాదికారి నిహాల్ సాయి, కమిటి సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



జనోదయ



# వక్ఫ్ భూములను కాపాడాలి

### ఉర్సు జాగీర్‌లో మైనార్టీ నేతల మీడియా సమావేశం
### అక్రమ నిర్మాణాలు అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

జనోదయ : వరంగల్ ప్రతినిధి

ఖిలా వరంగల్ మండలం ఉర్సు జాగీర్‌లోని వక్ఫ్ భూముల ఆక్రమణలపై మైనార్టీ నేతలు, వక్ఫ్ బోర్డు ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. “వక్ఫ్ బోర్డ్ భూములను కాపాడాలి, కబ్జాలకు గురి కాబడిన భూములపై అక్రమ నిర్మాణాలు అరికట్టాలి” అనే బ్యానర్‌తో వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. హజ్రత్ జిందా బిక్కన్ దర్వేష్ దర్గా, మస్జిద్‌కు చెందిన 17 ఎకరాల 5 గుంటల వక్ఫ్ భూమిని కొందరు కబ్జా చేసి వెంచర్లుగా మార్చి విక్రయిస్తున్నారని వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మహమ్మద్ రియాజ్ ఆరోపించారు. సర్వే నంబర్లు 273, 274, 275, 276లలో ఉన్న ఈ భూములు గెజిట్‌లో వక్ఫ్ ఆస్తిగా నమోదై ఉన్నాయని ఆధారాలతో సహా వివరించారు. ప్రస్తుతం ఆ భూములపై అక్రమంగా సెల్‌ఫోన్ టవర్ నిర్మించారని, దాని నుంచి వచ్చే ఆదాయాన్ని దర్గా అభివృద్ధికి వినియోగించాలని, లేకుంటే వెంటనే తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ అమీర్ డిమాండ్ చేశారు.




మహమ్మద్ రఫీక్, మహమ్మద్ జైనులాబిదీన్, మహమ్మద్ అలీ పాషా ఖాద్రీ తదితరులు మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి వక్ఫ్ చట్టం-1995 సెక్షన్ 52-ఏ కింద కేసులు నమోదు చేయాలని మిల్స్ కాలనీ పోలీసులను కోరారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ ఆస్తులను కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేలా జరుగుతున్న ఈ ఆక్రమణలను అరికట్టకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని నేతలు హెచ్చరించారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం మా బాధ్యత



### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
### రూ.కోటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జనోదయ : హనుమకొండ

పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 5వ డివిజన్ లోని హనుమాన్ నగర్ లో వాటర్ పైప్ లైన్, సిసి రోడ్లు, డ్రైనేజీల కొరకు సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ప్రతి కాలనీలో సమగ్ర అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డివిజన్ లోని పనులు దశలవారీగా పూర్తి చేస్తానని.. ప్రజలకు మంచి మౌలిక వసతులు అందించడం మా బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, 10 డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట వెంకన్న ,డివిజన్ అధ్యక్షురాలు , శ్రీ భద్రకాళి దేవాలయ ధర్మకర్త గాండ్ల స్రవంతి ,కాలనీ పెద్దలు ,మహిళా నాయకురాళ్లు డివిజన్ ల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రవర్తన మార్చుకోండి, లేదంటే కఠిన చర్యలు

### రౌడీషీటర్లకు సీఐ బొల్లం రమేష్ వార్నింగ్
### ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సమక్షంలో బైండోవర్ ప్రక్రియ

జనోదయ : వరంగల్ ప్రతినిధి

మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నుండి ఖిలా వరంగల్ తహసిల్దార్ కార్యాలయం వరకు రౌడీషీటర్లను నడిపించుకుంటూ తీసుకెళ్లిన పోలీసులు బైండోవర్ ప్రక్రియ నిర్వహించారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ హెచ్చరించారు. ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సమక్షంలో రౌడీషీటర్లకు బైండోవర్ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇక్బాల్ కూడా రౌడీషీటర్లకు పలు సూచనలు చేశారు. “చట్టాన్ని గౌరవించి మంచి పౌరులుగా మెలగాలి. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవనోపాధి చూసుకోవాలి” అని హితవు పలికారు. రౌడీషీటర్లు తమ ప్రవర్తనను మార్చుకోవాలని సీఐ బొల్లం రమేష్ సూచించారు. గతంలో నేరాలు చేసి పోలీస్ రికార్డుల్లో



ఉన్నవారు ఇకపై మంచి మార్గంలో నడుచుకోవాలని, కుటుంబంతో ప్రశాంత జీవితం గడపాలని అన్నారు. తిరిగి నేరాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు మరింత కఠినంగా ఉంటాయని సీఐ స్పష్టం చేశారు. బైండోవర్ అయిన తర్వాత కూడా పాత పంథాలో వెళ్తే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని వార్నింగ్ ఇచ్చారు. తహసిల్దార్ ఇక్బాల్ కూడా నేర ప్రవృత్తి వీడాలని సూచించారు.రౌడీషీటర్ల ప్రతి కదలికపై పోలీసుల నిఘా ఉంటుందని, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని సీఐ రమేష్, తహసిల్దార్ ఇక్బాల్ తెలిపారు.








